క్లుప్తంగా

వాటర్ ప్యూరిఫైయర్ వితరణ



వాటర్ ప్యూరిఫైయర్ వద్ద నీరు తాగేందుకు క్యూలైన్‌లో ఉన్న విద్యార్థులు

బాడంగి: స్థానిక శాఖా గ్రంథాలయానికి దాతలు రూ.10 వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్‌ను శనివారం వితరణ చేసినట్లు లైబ్రేరియన్ ఆర్.దుర్గాప్రసాద్ తెలిపారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకుల దాహార్తిని తీర్చేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని, దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పింద్రంగివలస ప్రధానోపాధ్యాయుడు రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఎన్నికలు జరగాలి



ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

బొబ్బిలి: సజావుగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నాగలక్ష్మి సూచించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు సిబ్బంది సన్నద్ధమవుతున్న తీరును, ఈవీఎంలలో బ్యాలెట్ పేపర్లు ఉంచడాన్ని ఆమె శనివారం పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేర బ్యాలెట్ పేపర్లు ఈవీఎంలలో ఉంచాలని, ఓటింగ్ సమయంలో ఈవీఎంలు మొరాయించకుండా జాగ్రత్త వహించాలని సిబ్బందికి ఆమె తెలిపారు. అన్ని గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.

అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు



బీఎల్‌వోలతో మాట్లాడుతున్న ఎంపీడీవో ఆంజనేయులు

బాడంగి: అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని బీఎల్‌వోలకు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అధికారి, ఎంపీడీవో ఆంజనేయులు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌వోలతో శనివారం సమావేశమైన ఆయన.. ప్రతీ పోలింగ్ కేంద్రంలో విద్యుత్, తాగునీరు, ఫర్నిచర్, మరుగుదొడ్లు, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు ఉండేలా చూడాలని, అలాగే దివ్యాంగ ఓటర్ల కోసం ర్యాంప్, ఎండల దృష్ట్యా క్యూలైన్‌లో నిల్చొనే ఓటర్ల సౌకర్యార్థం టెంట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. సమావేశంలో ఈవోపీఆర్డీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్



తాలాడలో కవాతు ప్రదర్శన చేస్తున్న పోలీసులు

సంతకవిటి: మండలంలోని తాలాడ, గుళ్లసీతారాంపురం గ్రామాల్లో పోలీసులు శనివారం ఫ్లాగ్‌మార్చ్(కవాతు ప్రదర్శన) నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటుహక్కును ఓటర్లు వినియోగించుకునేలా భరోసానిస్తూ పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో గుర్తించిన సమస్యాత్మక, అతిసమస్యాత్మక గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఈ కవాతు ప్రదర్శన చేపడుతున్నామని ట్రైనీ డీఎస్పీ ఎస్.మహేంద్ర తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ షేక్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి

- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్
- ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి: ఎమ్మెల్యే శంబంగి



రాజాం: మారేడుబాకలో ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్

రాజాం: ప్రజలందరికీ మంచి చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించి, గెలిపించాలని పార్టీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని సోపేరు, మారేడుబాక, ఇల్లంనాయుడువలస గ్రామాల్లో శనివారం పర్యటించిన ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం వివరించారు. అన్నిప్రాంతాలు, అన్నివర్గాల ప్రజలు బాగుండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తపన అని, ఆ దిశగా ఆయన తన ఐదేళ్ల పాలనను కొనసాగించి, ఆదర్శవంతమైన ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లోనే ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందజేయడం జరుగుతోందని, ఆయన ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ ద్వారానే కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా పథకాలు అందజేయడం జరిగిందన్నారు. ప్రతీ వర్గంలోని పేదప్రజలకు సంక్షేమ పథకాలు వర్తింపజేసి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచారన్నారు. ఎన్నికల వేళ మోసపూరిత హామీలతో మనముందుకు వస్తున్న టీడీపీ కూటమి నేతలను అస్సలు నమ్మవద్దని, పొరపాటున వారిని నమ్మితే 2014లో జరిగిన మోసమే పునరావృతమవుతుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే గెలవాలన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుకే వేసి, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాజాం రూరల్ అధ్యక్షుడు లావేటి రాజగోపాలనాయుడు, వైస్ ఎంపీపీలు వై.వెంకటేష్, ఎస్.వర్షిణి, పీఏసీఎస్ అధ్యక్షుడు వి.చిన్నంనాయుడు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కె.అప్పారావు, జేసీఎస్ కన్వీనర్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాలనలో తేడాను గమనించండి..



బొబ్బిలి: గున్నతోటవలసలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంబంగి, తదితరులు

బొబ్బిలి: గ్రామసచివాలయ వ్యవస్థ ద్వారా మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం తీసుకువచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం మరింత బాగుంటుందని వైఎస్సార్ సీపీ బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. స్థానిక పట్టణంలోని 1, 2వ వార్డుల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయనకు అక్కడి ప్రజలు సాదరస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. అన్నిప్రాంతాలు, అన్నివర్గాల ప్రజలు అన్నివిధాలా బాగుండాలన్న సదుద్దేశ్యంతోనే సీఎం జగనన్న తన పాలన కొనసాగించారన్నారు. సచివాలయాల ద్వారా గ్రామాల్లోనే పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందించారని, వలంటీర్ల ద్వారా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా పథకాలు అందజేశారన్నారు. అప్పటి టీడీపీ పాలనకు, ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలన్నారు. టీడీపీ హయాంలో ఎవరికి ఏ పథకం కావాలన్నా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఉండేదన్నారు. రాష్ట్ర ప్రజలకు మరింత మంచి జరగాలంటే రానున్న ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీనే మళ్లీ గెలిపించుకోవాలన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుకే వేసి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, ఎంపీగా పోటీ చేస్తున్న బెల్లాన చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పెద్దింటి జగన్‌మోహన్‌రావు, మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, వైస్ చైర్మన్ రమాదేవి, పార్టీ పట్టణ అధ్యక్షుడు సీహెచ్ రమేష్‌నాయుడు, జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ ఎస్.శ్రీకాంత్, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బి.వంశీకృష్ణ, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎస్.వేణుగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పెంట, కొత్తపెంట, బూర్జివలస, గున్నతోటవలస తదితర గ్రామాల్లో శనివారం పర్యటించిన ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడుకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. అలాగే ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుకే వేసి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, ఎంపీగా బరిలో ఉన్న బెల్లాన చంద్రశేఖర్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎస్.లక్ష్మీవేణుగోపాలనాయుడు, జెడ్పీటీసీ సభ్యురాలు ఎస్.శాంతకుమారి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ టి.దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ



మొక్కలు నాటుతున్న ఎంపీడీవో సాల్మన్‌రాజ్

వంగర: మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఎంపీడీవో ఎస్.సాల్మన్‌రాజ్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వేసవికి ఎండలు తీవ్రతరమవుతున్నాయంటే కారణం.. ఏటా భూమిపై ఉండే అడవుల శాతం తగ్గుతోందని, అలాగే రోజురోజుకూ కాలుష్యం పెరుగుతోందని అర్థమన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతగా ఓ మొక్క నాటి అది పెరిగి పెద్దయ్యేంత వరకు కాపాడుకోవాలన్నారు. ఇలా అందరం చేస్తే రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు తగ్గుతాయని, ప్రతిచోటా ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందన్నారు.

సీఎం జగన్‌కే మా మద్దతు

- ముస్లిం మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హమీద్



ఫ్యాన్ గుర్తుకే ఓటేస్తామని చెబుతున్న పెంట గ్రామం ముస్లిం సోదరులు

బొబ్బిలి: రానున్న ఎన్నికల్లోనూ సీఎం జగనన్నకే తమ మద్దతు అని ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో నివశిస్తున్న ముస్లిం కుటుంబాల వద్దకు శనివారం వెళ్లి, ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. ప్రధానంగా ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని, అన్నివిధాలా తమ వర్గాన్ని ఆదుకున్నారని, మనమంతా ఆయనకు అండగా నిలవాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుకే వేసి, పార్టీని, పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

వైఎస్సార్ సీపీని గెలిపించాలని పూజలు



ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ విక్రాంత్

రేగిడి: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత అని, ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు పెంపొందించుకోవాలని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ తెలిపారు. మండలంలోని దేవుదళ గ్రామంలో శ్రీకాశీవిశ్వేశ్వరాలయ 14వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, రానున్న ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీనే మళ్లీ గెలిపించాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ మంచి మనసు కలిగి, ప్రశాంత జీవనం సాగించాలన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కె.వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, జి.రమణ, కె.గవరయ్య, పి.దవళేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు తెర్లాంలో ఎమ్మెల్యే ప్రచారం

తెర్లాం: మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు తెంటు సత్యంనాయుడు ఓ ప్రకటనలో శనివారం తెలిపారు. సాయంత్రం 4.30 గంటలకు సుందరాడ, 5.30 గంటలకు ఎస్.బూర్జవలస, 6.30 గంటలకు విజయరాంపురం(బూరిపేట), 7 గంటలకు అప్పలంపేట, 8 గంటలకు లోచర్ల, 9 గంటలకు డి.గదబవలస గ్రామాల్లో ఎమ్మె ల్యే ప్రచారం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభు త్వం చేసిన మంచిని వివరించి, ప్రజలను చైతన్యం చేయనున్నారన్నారు. మండల నాయ కులు, కార్యకర్తలంతా ప్రచార కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.

బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన సదస్సు

రాజాం సిటీ: స్థానిక విద్యానికేతన్ స్కూల్‌లో బాలల సంరక్షణ చట్టాలపై న్యాయ అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజాం సీనియర్ సివిల్ జడ్జి సీహెచ్ వివేక్ ఆనంద్ శ్రీనివాస్ హాజరై, చట్టాలు, గుడ్‌టచ్-బ్యాడ్‌టచ్‌లపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థుల మంచి నడవడికకు పలు సూచనలు చేశారు. విద్యార్థి దశ ఎంతో కీలకమని, ప్రతీ విద్యార్థికి మంచి, చెడులపై అవగాహన తప్పనిసరిగా ఉండాలన్నారు. చిన్నప్పటి నుంచే క్రమశిక్షణను అలవర్చుకోవాలని, బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పీఎస్‌వీబీ కృష్ణసాయితేజ, న్యాయవాదులు ఆర్.విజయ్‌కుమార్, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ

రాజాం: మండల కేంద్రంతో పాటు మండలంలోని బొద్దాం, రాజయ్యపేట, మారేడుబాక, సోపేరు, గార్రాజుచీపురుపల్లి తదితర గ్రామాల్లో ఓటరు స్లిప్పుల పంపిణీ శనివారం నిర్వహించారు. ఈ నెల 13వ తేదీన ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి, ఓటరు స్లిప్పులను ఓటర్లకు అందజేశారు. ఈ స్లిప్పుతో పాటు ఆధార్‌కార్డు పట్టుకుని, కేంద్రానికి వెళ్లి, ఓటు వేయాలన్నారు.

రేగిడి: మండలంలోని అంబాడ, వెంకటాపురం, వన్నలి, ఉప్పర్నాయుడువలస, చాటాయివలస తదితర గ్రామాల్లోని సచివాలయాలు, రచ్చబండల వద్ద ఓటర్లకు ఓటరు స్లిప్పులు శనివారం అందజేశారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు బీఎల్‌వోలు తెలిపారు.

ఎన్నికల జోరు.. ప్రచార హోరు..



బొబ్బిలి పట్టణంలోని 28వ వార్డులో వైఎస్సార్ సీపీ మహిళా నేతల ప్రచారం



బాడంగి: పాల్తేరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జేసీఎస్ జిల్లా కన్వీనర్ శ్రీకాంత్ తదితరులు

ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ వైఎస్సార్ సీపీ నేతలు ప్రచారంలో జోరు పెంచారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లిన ప్రజాప్రతినిధులు ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని, సీఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. గ్రామగ్రామాన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులకు ప్రజల నుంచి గొప్ప ఆదరణ లభిస్తుండడం విశేషం.

– సాక్షి నెట్‌వర్క్.



రాజాం సిటీ: దోసరిలో ఇంటింటికీ వెళ్లి, ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న వైఎస్సార్ సీపీ మహిళా కార్యకర్తలు



రేగిడి: గోపింపేటలో ఉపాధి హామీ పథకం పనుల వద్ద వైస్ ఎంపీపీ అచ్చెన్నాయుడు ఎన్నికల ప్రచారం



రేగిడి: దేవుదళలో ఉపాధి హామీ పనుల వద్ద వేతనదారులకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తున్న ఎం.ఎం.ఎస్ అధ్యక్షురాలు సుభాషిని



వంగర: అరసాడలో ఉపాధి పనుల వద్ద ఎన్నికల ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ తదితరులు



వంగర: ఎం.సీతారాంపురంలో ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ సురేష్‌ముఖర్జీ



రాజాం: మారేడుబాకలో ఈవీఎంలో ఫ్యాన్ గుర్తుకు ఎలా ఓటేయాలో తెలుపుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్



తెర్లాం: కొరటాంలో ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ నాయకులు



తెర్లాం: ఉద్దవోలులో ఎన్నికల ప్రచారంలో మండల జేసీఎస్ కన్వీనర్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ అప్పలనాయుడు

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం: మండలంలోని బూసాయవలస గ్రామంలో గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో శుక్రవారం రాత్రి చేరారు. గ్రామంలో ఆ గ్రామ నాయకులు గంట సత్యనారాయణ, గంట పోలినాయుడు ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వార్డు మెంబర్లు ఉమ్మిరెడ్డి చినసత్యం, ఉమ్మిరెడ్డి రాములమ్మ, జమ్ము చిన్నయ్య తదితర 30 కుటుంబాల వారికి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారిని ఎమ్మెల్యే కోరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు మెంబర్ పైడిశెట్టి సింహాచలం, కొయ్యాన స్వాములు, మడక సూర్యనారాయణ, సువ్వాడ లక్ష్మణ్ నాయుడు, తాడ్డి రామారావు, రథాల కేశవ, ఉమ్మిరెడ్డి కృష్ణ, యాంద్రాపు సత్యవతి, మమ్ముల తిరుపతిరావు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మంనాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ సింహాచలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.